TELTEL/12233

మన

# ప్రజాప్రతినిధి

దినపత్రిక





ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 67 బుధవారం, జనవరి 01 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## సమిష్టి కృషితో వికసిత భారత్

**• కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ**



న్యూఢిల్లీ, డిసెంబర్ 31: నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

**• రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ • యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం • సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ**




/హైదరాబాద్,డిసెంబర్31: తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో వివరాలు 2లో

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు



హైదరాబాద్,డిసెంబర్31: న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణా లకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకా లు మరింత పెరిగే అవకాశం ఉంది. **అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్...** డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారు జామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ





**• తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు • మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు**

/హైదరాబాద్,డిసెంబర్31: ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు వివరాలు 2లో

## ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

**• ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం అజమాయిషీ**
**• విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి**



/హైదరాబాద్,డిసెంబర్31: ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రి స్తుందని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచులను కోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు. 'ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్ లైన్ చేయాలని వివరాలు 2లో

## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

**• ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా**



/హైదరాబాద్,డిసెంబర్31: హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



/హైదరాబాద్,డిసెంబర్31: ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని కేసీఆర్ ఆకాంక్షించారు. కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులు, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో తమ జీవితాలను చకదిద్దుకోవాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు




## రవాణా శాఖలో సంస్కరణలు తెచ్చాం

**• ఈవీ, స్క్రాప్ పాలసీల అమలు**

**• ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా సాధికారత**

**• రూ.4,225 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం రికార్డు**

**• మంత్రి పొన్నం ప్రభాకర్**



## ల్యాబ్‌లో పనిచేస్తున్న ఉద్యోగిపై కత్తితో దాడి

/పెద్దపల్లి, డిసెంబర్ 31: పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు

/హైదరాబాద్, డిసెంబర్ 31: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్‌పేట పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండావాసులు దాడి చేసిన ఘటనలో జనవరి 2న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రోటిబండ తండా ఘటనలో పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టు షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. అయితే బెయిల్‌పై ఉండి కూడా షరతులను ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్ పెట్టారని బొంరాస్‌పేట పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎల్లుండి విచారణకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు పంపించారు.

## ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

(మొదటి పేజీ తరువాయి)



సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక స్కూల్లో అప్లికే షన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసు కుంటుంది. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికా రాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలి' అని విద్యా కమిష న్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. 'మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలని అనుకోవడం సమంజసం కాదు. స్కూల్లోకి ఎఫ్డీఐలు కూడా వస్తున్నాయి. కేంద్రనికి లేక రాస్తాము.

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## పులల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు

నిర్మల్, డిసెంబర్ 31:నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.



### ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగుతోపాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

- రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్, డిసెంబర్ 31: అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

## కొత్త సంవత్సరం రోజున కెటిఆర్‌ను బాధ పెట్టవద్దు:మంత్రి కోమటిరెడ్డి

/హైదరాబాద్, డిసెంబర్ 31:ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చేంత వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దని ఎద్దేవా చేశారు. న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయనివ్వాలని చెప్పారు.ఒక రెండు రోజులు ఎంజాయ్ చేయనిద్దామని, జనవరి 3, 4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్యానించారు. నల్గొండ జిల్లా ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అని కోమటిరెడ్డి చెప్పారు. 4 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్ట్ నీరు ఇస్తుందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పని చేయరని, కాంట్రాక్టర్లు పని చేయకపోతే మంత్రికి చెప్పాలని సూచించారు. అధికారులు సీరియస్ గా పని చేస్తే ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చని చెప్పారు. ఎస్ఎల్బీసీ ఒక వరల్ వండర్ అని, ఇది పూర్తయితే ప్రపంచమంతా వచ్చి చూస్తుందన్నారు.

## జనవరి 2 నుంచి టెట్ పరీక్షలు

/హైదరాబాద్, డిసెంబర్ 31:ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిజి టెట్) 2024 పరీక్షలు గురువారం(జనవరి 2) నుంచి ప్రారంభం కానున్నాయి. 17 జిల్లాల్లో 92 పరీక్షా కేంద్రాలలో కంప్యూటర్ బేస్డ్ విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. గురువారం నుంచి పది రోజుల పాటు 20 సెషన్లలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు టిజి టెట్ చైర్మన్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇవిఎన్ రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు రెండో సెషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు తొలి సెషన్‌కు ఉదయం 7.30 గంటలకు, రెండో సెషన్‌కు 12.30 గంటలకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది రెండోసారి నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు మొత్తం 2,75,773 మంది అభ్యర్థులు దరఖాస్తు

## కిమ్స్‌లో బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి సీతక్క



/హైదరాబాద్, డిసెంబర్ 31:సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క మంగళవారం పరామర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీతో కలిసి కిమ్స్ ఆసుపత్రిని ఆమె సందర్శించి శ్రీతేజ్ కి చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని చూసి భావోద్వేగానికి లోనైనా మంత్రి సీతక్క శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క సినిమా రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడిందని,వెంటిలేటర్ చికిత్స నుంచి శ్రీతేజ్ బయటకి వచ్చాడని అన్నారు. శ్రీతేజ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి శ్రీతేజ్ కు అందుతున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుని బయటికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. డాక్టర్లు స్పెషల్ కేర్ తీసుకొని మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించామని తెలిపారు. శ్రీతేజ్ సంతోషంగా బయటికి వస్తాడు అన్న నమ్మకం ఉందని అన్నారు. శ్రీ తేజ్ ప్రాణాలను కాపాడేందుకు ఇటు ప్రభుత్వంచ, అటు డాక్టర్లు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుంటాడన్న ఆశతో ఉన్నామని పేర్కొన్నారు.

## రవాణా శాఖలో సంస్కరణలు తెచ్చాం

- ఈవీ, స్క్రాప్ పాలసీల అమలు
- ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా సాధికారత
- రూ.4,225 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం రికార్డు
- మంత్రి పొన్నం ప్రభాకర్



/హైదరాబాద్, డిసెంబర్ 31: రవాణా శాఖ 2024లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి, అన్ని రంగాల్లో విజయం సాధించినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈవీ పాలసీ అమలుతో ఇప్పటి వరకు 8,497 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోళ్లు జరిగాయని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలు చేరడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. రిజిస్టర్డ్ వెహికల్స్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్, ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్స్ అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారుల 4,577 డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేసినట్టు తెలిపారు. ఉచిత బస్సు పథకంలో ఇప్పటి వరకు 125.50 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.4,225 కోట్ల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నట్టు వెల్లడించారు. ఏడాదిలో 1,389 కొత్త బస్సులను అందుబాటులోకి తెచ్చినట్టు మంత్రి తెలిపారు.

## నేటి నుంచి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

జనవరి 1 నుంచి 31వరకు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రవాణాశాఖ, ఆర్టీసీ అధికారులతో మంగళవారం జూమ్ యాప్ ద్వారా సమావేశమయ్యారు. విద్యార్థులతో అవగాహన ర్యాలీలు, ట్రైనింగ్ క్లాస్‌లు, వర్క్‌షాపులు, సెమినార్లు నిర్వహించాలని ఆదేశించారు.

# పశు వైద్యురాలు రాదు... హాజరు పట్టికల మాత్రం హాజరు వేసుకుంటది

### గత పది రోజుల నుంచి దావకానలో అందుబాటులో లేని పశు వైద్యురాలు



**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పశువైద్యాలు గత పది రోజుల నుంచి దావకానలో ఇప్పటివరకు అందుబాటులో లేక పోవడంతో పాడి రైతులు మెంగాని మహేందర్ దావఖానను సందర్శించి అటెండర్ రిజిస్టర్ చూడగా హాజరు పట్టికలో మాత్రం రోజు వస్తున్నట్టు హాజరు వేసుకుంటుందని, గత 20 తారీకు నుంచి ఇప్పటివరకు దావకానలో అందుబాటు లేదని తెలియడం తో జిల్లా పశువైద్యాధికారికి సమాచారం ఇవ్వగా వారు కూడా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటానని తెలిపారని, ముస్తాబాద్ పశు వైద్యశాలలో సమస్యలు ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్తే ఇక్కడ పర్మినెంట్ డాక్టర్, కాంపౌండర్ను అపాయింట్ చేయడం జరిగిందని కాంపౌండర్ ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మాత్రం డ్యూటీకి రావడం లేదు సమస్యలతో డాక్టర్ని కలవడానికి వచ్చిన డాక్టర్ లేక కాళీ కూర్చుని చూసుకుంటూ వెళ్లడం జరుగుతుందని, ఇకనైనా డాక్టర్ వచ్చి పాడి రైతులకు అందుబాటులో ఉండి, పశువులకు సమస్యలకు మెడిసిన్స్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ,దావి రెడ్డి రాజు, కనమేని లింగారెడ్డి ,బొమ్మల ఎల్లారెడ్డి ,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ల ముఠా
# గుట్టు రట్టు చేసిన సిసిఎస్ పోలీసులు



**ఆ వ్యక్తుల నుండి స్టాంపులు ప్రింటింగ్ మీషిన్లు స్వాధీనం.. ఏ సర్టిఫికెట్ కావాలన్నా క్షణాల్లో తయారు చేసి గ్రీన్ పెన్నుతో సైన్ చేసి సర్టిఫికెట్ ఇచ్చేస్తున్నాడూ.. చంద్రమౌళి అనే గవర్నమెంట్ రిటైర్డ్ హెడ్మాస్టర్ విషయం తెలుసుకున్న సిసిఎస్ పోలీసులు తీగలాగ గా ..దీంతో నకిలి సర్టిఫికెట్ బాగోతం బయటపడింది**



**మన ప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ, 31 ,డిసెంబర్**
సిరిసిల్ల పట్టణ పరిధిలో గాంధీనగర్ కు చెందిన సిరిపురం చంద్రమౌళి రిటైర్డ్ టీచర్ కొన్ని నకిలీ స్టాంపులు ఎమ్మార్వో బోయిన్పల్లి, సివిల్ అసిస్టెంట్, సర్జన్, గ్రామపంచాయతీ సెక్రటరీ, పేరుతో కొంతమంది వీఐపీల ఇటిసి పేరుతో ప్రభుత్వ ఆఫీసులో నుండి జారీ చేసే సర్టిఫికెట్లు, కోర్టులో బెయిల్ కొరకు షూరిటీగా ఇచ్చే ప్రాపర్టీ వాల్యుయేషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ ఆఫీసులో నుండి ఇచ్చే సర్టిఫికెట్లు, ప్రభుత్వ స్కూళ్లలో నుండి ఇచ్చే డేటు ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు, ఆస్పత్రుల నుండి ఇచ్చే వివిధ మెడికల్ సర్టిఫికెట్లు, కల్యాణ లక్ష్మి, పొందడానికి నకిలీ అర్హత పత్రాలు, వీఐపీలు ఇచ్చే లెటర్ ప్యాడ్ లు, అర్హత లేని వారికి మరియు సంబంధిత పత్రాలను సమర్పించేలేని వారికి పై ఆఫీసులలో నుండి సర్టిఫికెట్లు పొందలేని నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి వాటిని సంబంధిత ప్రభుత్వా ఆఫీసుల లో సమర్పించి ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తున్నారని తెలియడంతో చంద్రమౌళి అదుపులోకి తీసుకొని విచారించగా ప్రకాష్ ,శివాజీ రాజేష్ ,సహకరిస్తున్నారని, చందుర్తి మండలం అనంత పల్లి గ్రామాని కి చెందిన మాజీ ఉపసర్పంచ్ వీరి వద్ద నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ పొంది లబ్ది పొందినారా ని విష్ణు అనే వ్యక్తి వీరి వద్ద నకిలీ వాల్యుయేషన్ సర్టిఫికెట్లు తీసుకొని ఇతరులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ఇటవాలా కాలంలో నకిలి షూరిటీ సర్టిఫికెట్ పెట్టుకొని రిమాండ్ అయిన కేసులో బెయిల్ వచ్చేలా చేయగా దానిపై విచారణ చేయగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గాంధీనగర్ చెందిన సిరిపురం చంద్రమౌళి రిటైర్డ్ టీచర్ కొన్ని నకిలీ స్టాంపులు తయారు చేస్తున్నట్టు తెలియడంతో విచారణ చేపట్టి చర్యలు తీసుకొని పై నిందితుల లో ఐదుగురిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

# పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం...

### -ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 31.**
సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మంగళవారం రోజున పదవి విరమణ చేయుచున్న పిట్ట నారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ) , సత్యనారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ) , ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్ట నారాయణ , సత్యనారాయణ లు భారత సైనిక దళం ( డిఫెన్స్ ) లో సుమారు 20 సంవత్సరాలు కీలక విభాగాలలో విధులు నిర్వహించి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని సింగరేణిలో గత 16 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో సెక్యూరిటీ గార్డ్ గా నియామకమై సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడుతూ రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు పిట్టా నారాయణ , సత్యనారాయణ లు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య , ప్రసన్న , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , కనకయ్య నాయకులు తిరుమలరావు , కిషన్ రావు , చాంద్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , రమేష్ , మోహన్ , కట్ల కృష్ణ , యాకూబ్ షరీఫ్ , రమేష్ , రాజేందర్ , నాగేందర్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్ ను సన్మానించిన పోలీస్ కమిషనర్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై గా భాధ్యతలు నిర్వహిస్తూ.. ఉద్యోగ విరమణ పొందిన ఎస్.కె. గౌస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, ఆర్ ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ జానీమియా పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సేవలో సంఘం పాత్ర ఉన్నతమైనది




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 31.** ఉద్యోగ విరమణ అనంతరం విశ్రాంత జీవితం గడుపుతున్న పెన్షనర్ల సమస్యలను గుర్తించి వారికి సంఘం ద్వారా సేవలను అందించడం అభినందనీయమని సత్తుపల్లి సబ్ ట్రెజరీ అధికారి సునీల్ అన్నారు.మంగళవారం సత్తుపల్లి లోని సంఘ కార్యాలయ భవనంలో నూతన డైరీ, క్యాలెండర్ లను ఎస్టీఓ సునీల్, కార్యాలయ సిబ్బంది,విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఆరోగ్య శిబిరాలు నిర్వహించడంతో పాటు సంఘపరమైన వివిధ సేవలను నిరంతరం అందిస్తున్నారని అన్నారు.తమ శాఖాపరమైన సహాయాన్ని సత్వరంగా విశ్రాంత ఉద్యోగులకు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ లతోపాటు ఎస్టీఒ కార్యాలయం నుండి రవిచంద్ర,రత్నం,సంఘ నాయకులు టియస్. ఆర్కే.ప్రసాద్,జి.కృష్ణయ్య,మాధవరెడ్డి,సాంబశివరావు,రామిశెట్టి సుబ్బారావు,ఏయస్.ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం, బోడేపూడి బాబు,సాంబశివరెడ్డి, కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలా"కాంగ్రెస్ కమిటీలా : నున్నా నాగేశ్వరరావు(సీపీఎం జిల్లా కార్యదర్శి)

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ డిసెంబర్ 31.** ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో వేస్తున్న కమిటీలు కాంగ్రెస్ కమిటీల మాదిరిగా వున్నాయని అన్ని పార్టీల నేతల ప్రమేయంతో నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి చురకలు వేశారు.మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో



సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మోర%శీ%పూడి పాండురంగారావు అధ్యక్షతన జరిగిన సీపీఎం డివిజన్ కమిటి సమావేశంలో పాల్గొన్న నున్నా మాట్లాడుతూ 2025 సంక్రాంతి నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకుంటే సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.కేంద్రంలో పాలిస్తున్న ప్రభుత్వం ఎన్నికల సంఘం స్వేచ్ఛను హరిస్తూ కాలం గడపాలని చూస్తుందని బీజేపీ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో:- సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్,జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు,జాజిరి శ్రీనివాసరావు,పట్టణ కార్యదర్శి కొలిపోగు సర్వేశ్వరరావు,డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి,పెనుబల్లి, సత్తుపల్లి,తల్లాడ మండలాల కార్యదర్శులు గాయం తిరుపతిరావు,జాజిరి జ్యోతి, అయినాల రామలింగేశ్వరరావు,తన్నీరు కృష్ణార్జునరావు,రావుల రాజబాబు,పాకలపాటి ఝాన్సీ,మిట్టపల్లి నాగమణి,నల్లమోతు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దీన్నే గ్రామ వాసురాలు నందమూరి సబితా రాణికి డాక్టరేట్ ...



**నేరేడుచర్ల ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )** నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామానికి చెందిన నందమూరి బాబురావు గారు కూతురు నందమూరి సబితా రాణికి కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం వారు గ్రంధాలయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించారు.ఆమె "రిసోర్స్ షేరింగ్ అండ్ నెటవర్కింగ్ అఫ్ ఇంజనీరింగ్ కాలేజీ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్ ఆఫిలియేటెడ్ టూ జెయన్టియు" అనే అంశంపై డా. అవినేని కిషోర్ గారి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ అంశంపై ఆమె అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని తన పరిశోధనా పత్రాలను సమర్పించారు. సబితారాణి కి లైబ్రేరియన్‌గా 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఆమె గ్రంథాలయాల ఆధునీకరణ మరియు సమాచార సేవల అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రసంశనీయం.ఈ సందర్భంగా సబితా రాణికి యూనివర్శిటీలో పలువురు అధ్యాపకులు, స్నేహితులు తోపాటు పెంచికల్ దిన్నె గ్రామ పంచాయతీ యువతరం మరియు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు .

# రైతు పక్షపాతి వీరెల్లి చిన్న అప్పయ్య...

### దిర్శించర్ల మాజీ సర్పంచి మృతికి పలువురి నివాళి



**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక)** దిర్శించర్ల మాజీ సర్పంచి వీరేల్లి చిన అప్పయ్య రైతు పక్షపాతిగా, ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోలు నవీన్ కుమార్అన్నారు.మంగళవారం నాడు చిన అప్పయ్య పార్థివ దేహం పై పూలమాల వేసినివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ... సుమారు పది సంవత్సరాల పాటు దిర్శించర్ల సర్పంచ్ గా ప్రజలకు విశేష సేవలు అందించాడని,, ముఖ్యంగా రైతులకు వ్యవసాయ కూలీలకు బహుజనులకు తలలో నాలుకగా మెలిగాడని,
అన్ని వర్గాల ప్రజలతో సఖ్యత ఏర్పరచుకొని ఆదర్శవంతమైన జీవితము గడిపాడని వారు గుర్తు చేసుకున్నారు. చిన్న అప్పయ్య జీవితాన్ని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని అవినీతి లేని ఆశ్రిత పక్షపాతం లేని మంచి ప్రజా ప్రతినిధిగా జీవించాలని ఆయన ఆశయ సాధనకై అందరూ అంకితం కావాలని వారు కోరారు. నివాళు లర్పించిన వారిలోసామాజిక ఉద్యమకారుడు తక్కెళ్ళ నాగార్జున,అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను. నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, ఫర్టిలైజర్స్ యూనియన్ నాయకులు పోలా విశ్వనాథంతదితరులు ఉన్నారు

# నేషనల్ అంబేద్కర్ అవార్డు అందుకున్న అబ్దుల్ రహీమ్

### ఈ అవార్డును బహుజనులకు అంకితం చేసిన అబ్దుల్ రహీమ్

**మన ప్రజా ప్రతినిధి డిసెంబర్ /31/** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ మండల పరిధిలోని మారుమూల గ్రామమైన ఏస్గి లో జన్మించి రాజ్యాంగ పరిరక్షణ,ప్రజల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా, బహుజనులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో ఎదుర్కొంటున్న అంటరానితనాన్ని చూసి చలించి ఉన్నత ఉద్యోగాలు సహితం వదిలేసి అంటరానితనాన్ని అరికట్టేందుకు విశ్వప్రయత్నం చేస్తు అంబేద్కర్ పూలే సేవ సమితి సంస్థను స్థాపించి దానికి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్ చెలామణి అవుతు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపి ప్రజలకు అనేక రకాల సేవలను మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు గుర్తించిన ఫౌండేషన్ ఎం డి పి. శిరీష రెడ్డి హైదరాబాద్ లోని బి.ఎం.బిర్లా సైన్స్ మ్యూజియంలో అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్ గారు"నేషనల్ అంబేద్కర్ అవార్డు"ను ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారి చేతుల మీదుగా అందుకున్నారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారు



వేదిక పై ప్రసంగిస్తూ అబ్దుల్ రహీమ్ గారు నా మిత్రుడు అతడు చేసిన సేవలు ప్రజల మద్యలో ఉండి అందించారు.అబ్దుల్ రహీమ్ గారికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ ఉంటాయని తెలియ చేసినారు. రహీమ్ యొక్క సేవలు గుర్తించి జాతీయ అంబేద్కర్ అవార్డు కు ఎంపిక చేసినందుకు అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రహీమ్ గారు విలేకరులతో మాట్లాడుతూ నేను చేసిన సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో నేషనల్ అంబేద్కర్ అవార్డు ఇవ్వడం మీ అందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తు మళ్లి నా బాధ్యతను పెంచినారు అని అన్నారు ఈ నేషనల్ అంబేద్కర్ అవార్డు ను బహుజనులకు అంకితమని తెలియ చేసినారు.
ప్రజా సంఘాల,విద్యార్థి సంఘాల, కుల సంఘాల, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరు నేషనల్ అంబేద్కర్ అవార్డు అందుకున్న అబ్దుల్ రహీమ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ మళ్లీ డౌన్.. నెలలో ఇది మూడోసారి..!



**హైదరాబాద్ :**'ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరో సారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరా యించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు.కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెంబర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంతకు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసుకున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది.వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు.కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.

## నిన్న మద్యం ఆదాయం రూ. 402 కోట్ల 62 లక్షలు.. ఇవాళ మరింత పెరగనున్న లిక్కర్ అమ్మకాలు



**హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్‌డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీ హైకోర్టులో పేర్నినానికి ఊరట.. తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశం

**అమరావతి :** మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీకి చెందిన కీలక నాయకుడు, మాజీ మంత్రి పేర్నినానికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. నానిపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశిస్తూ తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.రేషన్ బియ్యం మాయం కేసులో మంగళవారం బందరు తాలుకా పోలీసులు పేర్నినాని ఏ6 నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది. అతడిని ఏ క్షణంమైనా అరెస్టు చేయవచ్చని పుకార్లు రావడంతో ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్‌లో ముందస్తు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం పేర్నినానికి ఊరట కలిగించింది.ఇప్పటికే రైస్ గోదాం నుంచి మాయమైన బియ్యం కేసులో పేర్నినాని భార్య జయసుధను ఏ1 కేసు నమోదు చేయగా ఆమె కోర్టును ఆశ్రయించడంతో ఆమెకు కూడా కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. కాగా ఇదే కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురిని నిన్న రాత్రి మచిలీపట్నం స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల పాటు రిమాండ్ విధించింది. నిందితులుగా ఉన్న మేనేజర్ మానస తేజ్‌ను, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లర్ బొర్రాన ఆంజనేయులు, లారీ డ్రైవర్ మంగారావుకు రిమాండ్ విధించారు.

## లబ్ధిదారునికి చెక్కు అందజేత కుమార్ యాదవ్




**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్**

దుద్దెడ గ్రామానికి చెందిన ఎల్లూరి రాజు గతంలో రోడ్డు ప్రమాదానికి గురై ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందారు. ఈ విషయాన్నీ మాజీ మంత్రి హరీష్ రావు దృష్టి కి తీసుకెళ్లి బాధితునికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60000 రూపాయలు మంజూరు చేయించి అట్టి చెక్ ను మంగళవారం రోజు బాధితుని కి అందించిన బిఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్య పరంగా ఏలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువస్తే ఆపదలో తనవంతు సహాయం అందించడానికి ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బారాస యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ విభాగ అధ్యక్షులు పల్లె బాబు, మైనార్టీ నాయకులు ఎండి ముగ్ధుమ్, సీనియర్ నాయకులు మెరుగు నాగరాజు, అంజి ముదిరాజ్, తలారి ప్రేమ్ చందు, మెరుగు శ్రీనివాస్, పంబాల నరసింహులు, ఆత్కూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట** చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి – సిద్దిపేట జిల్లా డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి సిద్దిపేటజిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తరగతి గదులకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. యాక్షన్ ప్లాన్ అమలు అవుతుందా లేదా పరిశీలించడం జరిగింది

అనంతరం అధ్యాపకులకు చదువుల వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించడం జరిగింది  అనంతరం కళాశాలలోనీ రికార్డ్ లను మరియు ప్రాక్టికల్ ల్యాబ్ గదులను తనిఖీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సత్యనారాయణ రెడ్డి గారు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు...

# మనిషి ఒంటరిగా కనబడితే చెంపలు వాయించుడే.. ఓ యువకుడి వింత ప్రవర్తన..!

**హైదరాబాద్ :** 'జిహ్వాకో రుచి.. పుర్రెకో బుద్ధి' అంటుంటారు. అన్నట్టే అందరి నాలుకలు ఒకే రుచిని ఇష్టపడవు. అందరి మెదళ్లు ఒకేలా ఆలోచించవు. మనిషి మనిషి మధ్య అన్ని విషయాల్లో కొంత బేధాలు ఉండటం సహజం. కానీ కొందరు మాత్రం మరీ భిన్నంగా ఉంటారు. వారి ప్రవర్తన, లక్షణాలు సమాజానికి వింతగా అనిపిస్తాయి. తాజాగా అలాంటి ఓ వ్యక్తి ప్రవర్తనే ఇప్పుడు అందరినీ విస్తుపోయేలా చేసింది. ఒంటరిగా కనిపించిన ప్రతి ఒక్కరి చెంపలు వాయిస్తున్న అతడిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్‌కు చెందిన కపిల్ కుమార్ అనే 23 ఏళ్ల యువకుడు ఇటీవలే డిగ్రీ పూర్తిచేశాడు. ప్రస్తుతం ఉద్యోగ వేటలో ఉన్నాడు. అయితే గత ఐదారు నెలల నుంచి అతని ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చాయి. చాలా వింతగా ప్రవర్తిస్తున్నాడు. రోడ్లపై ఒంటరిగా వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకుని చెంపలు వాయిస్తున్నాడు. బాధితులకు ఏం జరిగిందో అర్థమయ్యేలోపే తన బైకుపై అక్కడి నుంచి జారుకుంటున్నాడు. కపిల్ కుమార్ రోడ్లపై ఒంటరిగా నడిచిపోతున్న వారిని గమనించి బైకుపై వారి దగ్గరికి వెళ్తాడు. చెంపపై ఒక్కటిచ్చి అక్కడి నుంచి తుర్రుమంటాడు. ఇలా ఇప్పటివరకు చాలా మందిని కొట్టాడు. కొంతమంది తిట్టుకుని వదిలేయగా.. కొందరు పోలీసులను ఆశ్రయించారు. అయితే గత కేసుల్లో పోలీసులు పెద్దగా పట్టించుకోకపోవడంతో నిందితుడు కనిపించిన వారి చెంపలు వాయిస్తూ మరికొన్నాళ్లు ఎంజాయ్




చేశాడు.అయితే తాజాగా కపిల్ కుమార్.. రిటైర్డ్ పీసీఎస్ అధికారి చెంప పగులగొట్టాడు. అతను రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా బైకుపై వెనుక నుంచి వచ్చి.. ఎడమ చేతితో గట్టిగా చెంపపై కొట్టాడు. క్షణాల్లో అక్కడి నుంచి జారుకున్నాడు. బాధితుడు వృద్ధుడు కావడంతో కపిల్ కుమార్ బలంగా కొట్టిన దెబ్బకు నిలబడలేక కిందపడిపోయాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కపిల్ దాడిలో స్వల్పంగా గాయపడ్డ వృద్ధుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వృద్ధుడి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడున్న సీసీ కెమెరాను ఫుటేజ్ ఆధారంగా నిందితుడు కపిల్ కుమార్ అని గుర్తించారు. అతడిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కపిల్ అరెస్ట్ విషయం తెలుసుకున్న అతని పేరెంట్స్ హుటాహుటిన పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. కపిల్ మానసిక పరిస్థితి గురించి పోలీసులకు వివరించారు.కపిల్‌ను చిన్నప్పటి నుంచి అందరూ పిరికోడా, అదురోడా అంటూ గేలి చేసేవారని, దాంతో అతను మనుషులపై కోపం పెంచుకుని ఒంటరిగా ఉండటానికి అలవాటు పడ్డాడని అతని తల్లి చెప్పారు. కేవలం నా భర్తతో, నాతో మాత్రమే అతను మాట్లాడేవాడని ఆమె తెలిపారు. ఐదేళ్ల క్రితం తన భర్త మరణించాడని, తండ్రి మరణంతో అతను మరింత ఒంటరి అయ్యాడని వెల్లడించారు.ఈ క్రమంలోనే ఐదారు నెలల క్రితం తాను రెండో పెళ్లి చేసుకున్నానని, దాంతో కపిల్ డిప్రెషన్ మరింత పెరిగిందని అతని తల్లి తెలిపారు. ప్రస్తుతం తాను రెండో భర్తతో కలిసి సూరజ్ కుంద్‌లో ఉంటున్నానని, కపిల్ కూడా తమతోనే ఉంటున్నాడని ఆమె చెప్పారు. చిన్నప్పటి నుంచి అందరూ ఎగతాళి చేయడం, తాను రెండో పెళ్లి చేసుకోవడం అతడికి మనుషులపై కోపం తెప్పించాయని, అందుకే అతను అందరినీ కొడుతూ తిరుగుతున్నాడని కపిల్ తల్లి వివరించారు.కపిల్ మానసిక పరిస్థితిని పరిశీలించిన వైద్యులు.. అతను ప్రస్తుతం 'డోపమైన్ రష్' అనే మానసిక సమస్యతో బాధపడుతున్నాడని తెలిపారు. అతడికి చికిత్స చాలా అవసరమని చెప్పారు. అతడిని మరికొన్ని రోజులు అలాగే వదిలేస్తే తీవ్ర డిప్రెషన్‌కు గురై.. ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దాంతో పోలీసులు తగిన చికిత్స చేయంచాలని చెప్పి నిందితుడిని పేరెంట్స్‌కు అప్పగించారు.

## ఉదయం వీటిని తినండి.. షుగర్ లెవల్స్ అసలు పెరగవు..




**హైదరాబాద్ :** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం డయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. చాలా మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఒకప్పుడు కేవలం వృద్ధాప్యంలో ఉన్నవారికే డయాబెటిస్ వచ్చేది. కానీ నేటి తరుణంలో యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒక అంచనా ప్రకారం 2025 పూర్తయ్యే వరకు ప్రపంచ డయాబెటిక్ రోగులలో 80 శాతం మంది భారత దేశంలోనే ఉంటారని వెల్లడైంది. ఇక డయాబెటిస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. శారీరక శ్రమ చేయకపోవడం ప్రధాన కారణం అయితే ఆహారం ఇంకో ముఖ్య కారణం అని చెప్పవచ్చు. నేటి బిజీ యుగంలో చాలా మంది బయటి ఫుడ్‌కు, జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్‌ను తెచ్చి పెడుతోంది. ఆహారంలో మార్పులు చేసుకుంటే డయాబెటిస్‌ను వెనక్కి మళ్లించడం పెద్ద కష్టమేమీ కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు.ఇడ్లీ, దోశ, పూరీ వద్దు..మనం తింటున్న ఆహారాల్లో చాలా వరకు కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటున్నాయి. అలాగే రీఫైన్డ్ ఆయిల్, రీఫైన్డ్ కార్బొహైడ్రేట్లు, మైదా వంటి వాటిని చాలా మంది తింటున్నారు. నూనె పదార్థాలను కూడా తింటున్నారు. ఇవన్నీ డయాబెటిస్‌ను తెచ్చి పెడుతున్నాయి. ఆహారంలో ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. కానీ ఫైబర్ లేని జంక్ ఫుడ్‌ను తింటున్నారు. ఇది కూడా డయాబెటిస్ వచ్చేందుకు కారణం అవుతోంది. ఇక సాధారణంగా మనం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ రూపంలో ఇడ్లీ, దోశ, పూరీ వంటివి తింటుంటాం. కానీ వీటిల్లో రీఫైన్డ్ చేయబడిన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్ వచ్చేందుకు కారణమవుతుంది. కనుక ఉదయం తీసుకునే ఆహారం ఆరోగ్యవంతమైనది అయి ఉండాలి.తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ ఆహారాలు.:క్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ ఉండే ఆహారాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే డయాబెటిస్‌ను అరికట్టవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం తినే ఆహారంలో పిండి పదార్థాలు తక్కువగా ఉండేలా చూడాలి. ప్రోటీన్లు, కొవ్వులు ఎక్కువగా ఉండేలా చూడాలి. దీని వల్ల షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. దీంతో డయాబెటిస్ నివారించబడుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా కోడిగుడ్లు, పండ్ల రసాలు, పండ్లు, గ్రీన్ సలాడ్ వంటి ఆహారాలను తినాలి. ఇక సాధారణ ఆయిల్‌కు బదులుగా ఆలివ్ నూనెను వాడితే మంచిది. దీని వల్ల శరీరంలో క్యాలరీలు చేరవు. ఇది బరువు పెరగకుండా చూస్తుంది. బరువు నియంత్రణలో ఉండేలా సహాయ పడతుంది. అదేవిధంగా టమాటాలు, కొత్తిమీర, హెర్బల్ టీ వంటి ఆహారాలను తీసుకుంటే డయాబెటిస్‌ను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.కోడిగుడ్లు..అయితే సాధారణంగా కోడిగుడ్లు అంటే కొలెస్ట్రాల్ పెరుగుతుందని చాలా మంది నమ్ముతారని, కానీ ఇందులో ఎంతమాత్రం నిజం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజుకు ఒక కోడిగుడ్డును తినడం వల్ల లాభమే కానీ నష్టం ఉండదని అంటున్నారు. కోడిగుడ్లలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. అధిక బరువు తగ్గేలా చేస్తాయి. శరీంంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అందుకని ఉదయం తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకుంటే దాంతో షుగర్ వ్యాధి జీవించవచ్చు.

# రైతులనే దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ రాబందులు..

## రేవంత్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

**హైదరాబాద్ :** అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుంది. మరి ముఖ్యంగా అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తోంది రేవంత్ సర్కార్. రైతుబంధును ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వరి ధాన్యం తూకం విషయంలో రైతులను మోసం చేస్తున్నారు. ఐకేపీ సెంటర్ల వద్ద కాంగ్రెస్ నాయకులు రైతులను మోసం చేస్తూ దోపిడీకి తెరలేపారు. అన్నదాతకు జరుగుతున్న మోసాలపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ




గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! హెచ్చరించారు.

# రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు.. ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన గుడివాడ అమర్‌నాథ్



**హైదరాబాద్ :**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ( ఏడీఆర్ ) ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధించారు. రెండెకరాల నుంచి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తన ఆస్తులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం లక్షా 12 వేల కోట్ల అప్పు చేసిందని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 400 కోట్లు ఉంటే దేశంలోనే ధనిక సీఎం వైఎస్ జగన్ అని ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆస్తుల పక్కన ఇంకా ఒకటో రెండో సున్నాలను ఏడీఆర్ మరిచిపోయి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఉంగరాలు, వాచీ, ఫోన్ పెట్టుకోనంత మాత్రన ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర ఆస్తులు లేవంటే ప్రజలు నమ్మరని విమర్శించారు.వైసీపీకి ఈ ఏడాది చేదు జ్ఞాపకాలు ఇచ్చిందని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎన్నో పాఠాలు నేర్పించాయని తెలిపారు. పార్టీని, నిర్ణయాలను సమీక్షించుకునే అవకాశం కల్పించాయని చెప్పారు. ప్రజలు తీసుకున్న నిర్ణయం మంచిదే అనిపించేలా ఈ కూటమి పాలన లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఈ ఏడాది వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ప్రజలు వ్యత్యాసం చూశారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీ కూటమి పార్టీ అని.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ అని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాల ఊసే లేదని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒక్కో మహిళకు రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆర్థిక శక్తి క్షీణించిపోయిందని అన్నారు. చివరికి దేవుడి గుడిలోని హుండీలో కూడా డబ్బులు వేయలని దుస్థితి వచ్చిందని పేర్కొన్నారు.